అమెరికాలో 11 సెంటర్లలో ప్రారంభం
అయి విజయవంతంగా నడుస్తున్న



# నాట్స్ డెట్రాయిట్ కొత్త కార్యవర్గం

Back

Like 0 Share 0 Tweet 0 Share 0

నొవై: డెట్రాయిట్: అమెరికాలో తన పరిధిని క్రమంగా పెంచుకుంటున్న ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ నాట్స్ డెట్రాయిట్ లో మరింత బలపడుతోంది. 2014-15 సంవత్సరానికి డెట్రాయిట్ నాట్స్ కొత్త కార్యవర్గం ఏర్పాటయింది. నొవై సిటీ లో కొత్త కార్యవర్గం సమావేశమై భవిష్యత్ ప్రణాళిక, కార్యక్రమాలను గురించి చర్చించారు. డెట్రాయిట్ బృంద సమన్వయకర్తగా కృష్ణ కొత్తపల్లి, డైరెక్టర్స్ గా శ్రీని కొడాలి, గౌతంరావు మార్నేని, శివ అడుసుమిల్లి, భాస్కర్ వారణాసి, శ్రీధర్ అట్లూరి, దత్త సిరిగిరి, కిషోర్ కొడాలి, కృష్ణమోహన నిచ్చనమెట్ల, శ్రీధర్ బండారు, వంశిధర్ రెడ్డి వినుకొండ, సుభాష్ రౌతు, కిషోర్ తమ్మినీడి నియమితులయ్యారు.

### నాట్స్ లోకి స్థానిక తెలుగు ప్రముఖులు

జన్మభూమి రుణం తీర్చుకునేందుకు తమ సేవా కార్యక్రమాలతో ఎప్పుడూ ముందుండే ముగ్గురు తెలుగు ప్రముఖులు నాట్స్ కుటుంబంలో సభ్యులగా చేరారు. వరంగల్ కు చెందిన శ్రీధర్ బండారు, నల్గొండ జిల్లాకు చెందిన సుభాష్ రౌతు (నల్గొండ), పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కిషోర్ తమ్మినీడి లు నాట్స్ డైరక్టర్లుగా తమ సేవలందించనున్నారు. ఇప్పటివరకు ఇటు డెట్రాయిట్ లోనూ అటు భారత దేశంలోనూ అనేక సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ ముగ్గురు ప్రముఖుల నేపధ్యం, వారి అనుభవం, నాట్స్ కి మరింత ఉపయోగపడనుంది.

### డెట్రాయిట్ లో మరిన్ని కార్యక్రమాలు

నాట్స్ ద్వారా డెట్రాయిట్ లో నివసిస్తున్న తెలుగు వారికి ఇంకా మెరుగైన సేవలు ఎలా అందించాలి అన్న విషయం పైన కొత్త కార్యవర్గ సమావేశంలో చర్చ జరిగింది. అమెరికాలో పెరుగుతున్న తెలుగువారి జనాభాతో పాటు వారి సామాజిక అవసరాలు కూడ త్వరితంగా మారుతున్న నేపధ్యంలో, నాట్స్ సేవా కార్యక్రమాల పరిధిని కూడా విస్తృతంగా పెంచాలి అని ఈ సమావేశం నిర్ణయించింది.కొత్త సభ్యులకు నాట్స్ జాతీయ కార్యవర్గం తరపున నాట్స్ జాతీయ కార్యదర్శి బసవేంద్ర సూరపనేని, బోర్డ్ ఆఫ్ డైరక్టర్ శ్రీనివాస్ కొడాలి, అధ్యక్షులు గంగాధర్ దేసు, చైర్మన్ మధు కొర్రపాటి అభినందనలు తెలిపారు.

Like our Page for Political, NRI & Entertainment News

https://www.facebook.com/telugutimesusa

Like 0 Share 0 Tweet 0 Share 0

Add a comment...

Comment using...

Facebook social plugin

## Political News


GAIL pipeline blast in EG dist of Andhra Pradesh, 15 killed, 20 injured


Chandrababu Naidu, Oil minister inspect site of GAIL fire tragedy


Jubilee Hall, Council mooted for AP Legislature


Chandrababu's hollow promises will be exposed : Jagan


VVIP Chopper deal: CBI questions Narayanan


Harsh Vardhan's U-turn, says sex education necessary but without vulgarisation

More

## EXPLORE RELATED CONTENT...

- నాట్స్ డెట్రాయిట్ కొత్త కార్యవర్గం
- రెండు రాష్ట్రాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలు - నాట్స్ బిజినెస్ సెమీనార్ లో మాజీ ఐ.ఏ.ఎస్. గోపాలకృష్ణ
- Hindus upset at depiction of Kim Kardashian as Hindu deity
- Vatican has a Vishnu temple

© 2013 telugutimes.net I All rights reserved.